

గోడ మీద తాతలనాటి పాత గడియారం ఎల్లాగో ఓపిక తెచ్చుకొని మూడుసార్లు మొరిగింది. పక్కలో వున్న చంటిబిడ్డ పాల కోసం కెవ్వున అరిచింది. శారద ఉలిక్కిపడి లేచింది. పందిర మంచం మీద కు దృక్కులు సారించింది. శూన్యం! అంతా శూన్యం! వేసిన దుప్పటి వేసినట్లే వుంది. చల్లిన మల్లెపూలు చల్లినట్లే వున్నాయి. సర్దిన తలగడాలు సర్దినట్లే వున్నాయి.

పిల్లాడికి పాలిచ్చి మెల్లగా లేచింది నులక మంచం మీదనుంచి. కిటికీ తలుపులు తెరచి బయటకు చూసింది ...... అంతా చీకటి! చిక్కని చీకటి! కాటుకలాంటి చీకటి......

"ఏం మగాళ్ళు! రాత్రి మూడోఝాము అయింది. ఇంకా ఇంటిపట్టుకి చేరలేదు. ఏమనుకోవాలి? తప్పకుండా సినీమాకి తీసుకెడతానని చెప్పారు. 'ఐదు నిమిషాల్లో క్లబ్బులో పని తెముల్చుకువచ్చేస్తాను. రెడీగా వుండు' అన్నారు. ఐదునిమిషాలు కాదు, ఐదు గంటలైనా అజా పజా లేరు మనిషి... ఏదో నా వెర్రికాని, ఇలా ఎన్నిసార్లు మోసం చెయ్యలేదూ! ఎప్పటికప్పుడే కొత్త నాకు...అసలు ఆయన్ని నమ్మమని యెవరు చెప్పారు?

ఇద్దరం కలిసి సినీమాకి వెడతాం కదా అని సంబరపడిపోయాను. ఆయనకిష్టం కదా అని, ఈ షిఫానుచీర కట్టుకున్నాను ... నా మతి మండ, దీనితోనే నిద్రపోయాను. ఆయన

## తంగిరాల సుబ్బారావు

కోసం నిరీక్షిస్తూంటే, ఎప్పుడు పట్టేసిందో పాడునిద్ర.

ఈ జాకెట్టు మనసుపడి కుట్టించుకున్నాను. మోచేతులు దిగేవరకూ పొడుగ్గా కుట్టించుకోవాలనీ, అది ఈ రోజుల్లో ఫేషనని మరీమరీ చెప్పారాయన. ఈపాడు ఫేషన్నంటే నాకు మహాచెడ్డ చిరాకు. 'పొడుగాటి కట్టు'ల్లా ఏం బావుంటుందిట? బిగుసుకుపోయింటుంది చచ్చేట్లా. హాస్పటల్ కు వెడితే, జాకెట్టుమీదనుంచే ఇంజెక్షన్ చేయించుకోడం...అబ్బ రోత... అయినా సరే ఆయన ఆనందం కోసం రెండు జాకెట్లు అలాగే కుట్టించుకున్నాను.

సాయంకాలం రెండువందల మల్లెపూలు కొనుక్కున్నాను. అవి చాలక మళ్ళీ ఓ యాభై చామంతిపూలు, అరడజను ఎర్ర గులాబీలు, ఓ దవనం కట్టా — పుచ్చుకున్నాను. ఆయన జేబులో పెట్టుకుని మురిసిపోతారు కదా అని రెండు సంపెంగ పూలు కూడా తీసుకున్నాను.... అరె! ఆ పువ్వులన్నీ టేబిలుమీదే వుండిపోయాయే! వాడి తగులడ్డాయి కాబోలు. కాసినినీళ్ళు చుక్కలుపోసి పళ్ళెంలోనేనా వేశాను గాదు, మతిమాలినదాన్ని...అయినా యీ మనిషి యిలా చేస్తారని ఎవరికి తెలుసు? 'తొమ్మిదిన్నరకల్లా వచ్చేస్తాను, సినీమాకి వెడదాం, తయారుగా వుండు!' అన్న పెద్దమనిషి, భళ్ళున తెల్లారుతున్నా దిక్కూ మొక్కూ లేరు. ఏమనుకోవాలి?


అస్తమానం, నా జుట్టును తెగపొగుడుతారాయన! ఈవేళ తలంటు కూడా పోసుకున్నాను. ఈ పువ్వులన్నీ అలంకరించుకోవాలనుకున్నాను. మల్లెపువ్వులన్నీ మాల గుచ్చుకున్నాను. చామంతిపూలు చెండు కట్టుకుందామనుకుంటూంటే చిట్టిబాబు ఏడ్చాడు. పాలిచ్చి పడదాం కదా అని వాడి పక్కన పడుకున్నాను. ఎప్పుడు నిద్రపట్టేసిందో తెలియదు....కలలో...ఆయన ఇంటికి వచ్చి నన్ను లేపినట్టూ, ఎర్రగులాబీలు ఆయనే స్వయంగా నాసిగలో తురిమినట్టూ, రిక్షాలో ఇరుగ్గా కూర్చుని ఇద్దరం కలిసి సినీమాకి వెళ్ళినట్టూ, సినీమాహాల్లో చీకటిలో ఒకరి సరసన ఒకరు కూర్చుని సినీమా చూస్తున్నట్టూ ఆయన నా భుజాన్ని తట్టుతూ "చూడు చూడు! 'అంజలి' ఎంతబాగా నటిస్తోందో!" అంటున్నట్టూ—అబ్బ! ఎంత తియ్యటికల!

(63 వ పేజి చూడండి)


# కాల్గేట్ తో శుభ్రముగా తోమినచో మీ పండ్లు, చిగుళ్లు భద్రముగా నుండును!

శాస్త్రోక్తముగా తయారు చేయబడిన కాల్గేట్ టూత్ బ్రష్ చాల సులభముగా పండ్ల సందులలోకి పోవును....లోపలిభాగమును, వెలుపలిభాగమును చాల శుభ్రముగా తోమును.... మెత్తగా తోమినచో చిగుళ్లను గట్టి పరచును. కాల్గేట్ టూత్ బ్రష్ వాడి మీ పండ్లను, చిగుళ్ళను జాగ్రత్తగానుంచండి.

సైజులు: ★ పెద్దలకు ★ చిన్నవారికి ★ పిల్లలకు ★ పసిపిల్లలకు
★ గట్టివి ★ ఓమాదిరివి ★ మెత్తనివి.




భారత దేశములోకెల్ల అత్యుత్తమమైన టూత్‌పేస్టులు చేయువారిచే తయారు చేయబడినవి!

## ఖండిత

(16-వ పేజీ తరువాయి)

అదిగో, అప్పుడే తొలికోడి కూసింది. ఇంతవరకూ యింటి గడప తొక్కలేదు, మాయదారి మనిషి. ఇంతసేపూ క్లబ్బులోనే వుంటారా? ఇంతసేపూ పేకాటే! ఏ పిచ్చి పడితే ఆ పిచ్చే ఇహ. వచ్చే నాలుగురాళ్ళూ నాలుగు ఘడియల్లో తుడిచి పెట్టేస్తేనేగాని నిద్రపట్టదాయనకు.

అయినా, ఇంతవరకూ క్లబ్బులోనే వుంటారని నమ్మకం ఏముంది? మగాళ్ళుకి వెళ్ళకూడదూ!...ఉందిగా అవతలి వీధిలో ఓ మొగుడ్డుపీనుగ! అంకాలమ్మలా ఇంత మొహమూ అదీ. పెళ్ళీ పెడాకులూ లేవు. ఉద్యోగం వెలిగిస్తోందిట, వెధవ ఉద్యోగం అదీను! ఆ కంపెనీ మేనేజర్ని బుట్టలో వేసుకుని, కీలుబొమ్మలా ఆడించేస్తోంది. ఈమధ్య ఈయనగారు కూడా పడ్డారు కాబోలు దాని వల్లో. అయినా, ఈయన్ని వల్లోవేసుకోని అడదెవత్తుంది? .. అంతే! ఆ రంగేళీతో కలిసి సినీమాకి ఉడాయించివుంటారు ... నేనిక్కడ ఎలాచస్తే ఆయనకేం?

ఒళ్లు మండిపోతోంది, ఈయనగారి వరస చూస్తూంటే! ఇంతకీ, మన బంగారం మంచిదయితే కంసాల్ని తిట్టడమెందుకు? ఆఫీసులో తిన్నగా పనిచేసుకోక దాన్ని చూసి వెకిలినవ్వులు నవ్వివుంటారు...దాని తప్పేముందీ?

పోనీ, పెళ్ళికాక ముందు ఏదో అల్లరిచిల్లరిగా తిరిగితే అనుకోవచ్చు. పెళ్ళయ్యాక కూడా అదేవరసయితే ఎలా? ఆ మాత్రం ఇంగితజ్ఞానం వుండక్కర్లేదూ? మళ్ళీ చదువుకున్నారు కూడాను. ఎందుకొచ్చిన చదువు? పొయ్యిలో పెట్టడానికా? ఈ మగాళ్ళకసలు బుద్ధిలేదు. ఆదికాలం నుంచీ యిలాగే ఏడిపిస్తున్నారు ఆడాళ్ళని. ఇంతకీ, ఆయన్ని తిడితే లాభమేముంది? అంతా నా పూర్వజన్మ సుకృతం! మొహాన్నున్న గీత ఎవరు తప్పిస్తారు?

అబ్బా అప్పుడే దాసీది వచ్చేస్తోందీ! ఐదయిపోయిందన్నమాట! మా యింటికి రాకుండా ఎదురింట్లోకి వెడుతోందేమి చెప్మా? అవును మరి, వాళ్ళు నాలుగు రూపాయలు జీతమిస్తున్నారు. మేం రెండు రూపాయలే ఇస్తున్నాం! వాళ్ళు రోజూ పళ్ళెం అన్నం పెడతారట! మేం పండుగనాడేనా పట్టెడన్నం పెట్టలేక పోతున్నాం. అందుకని వాళ్ళకే ముందు తోముతుంది అంట్లు! నాలుగు చెంబులు తోమడానికి పంపు చింతపండు కావాలి దానికి! ఎక్కడనుంచి తేగలం? ధరలు చూస్తే ఆకాశాన్నందుకుంటున్నాయి. జీవితాలు చూస్తే సముద్రం అడుక్కి అంటుకుపోతున్నాయి! ఎనభైరూపాయల జీతం ఎనిమిదో తారీఖు వెళ్ళకుండానే హారతి కర్పూరంలా హారించుకుపోతోంది. ఆయన ఎన్ని పనులు చెయ్యాలి, ఎంతమందిని పోషించాలి? క్లబ్బులో పేకాట ఆడాలి, బ్రాకెట్టు కట్టాలి, వాళ్ళనీ వీళ్ళని సినీమాలకి తీసుకెళ్ళాలి. నాకు చీరలు కొనకపోయినా బాబ్జీకి ఆముదం సీసాలు కొనాలి, పాలడబ్బాలు కొనాలి. నాపోరు పడలేక యింట్లోకి ఉప్పూ పప్పూ తేవాలి.

అబ్బబ్బ! హైరాన పడిపోతోంది నా ప్రాణం రామచంద్రప్రభో! ఈయనెప్పుడు కుదుటబడతాడోగాని; ఈ సంసారం ఎప్పుడు ఒడ్డుకి చేరుతోందోగాని;

* * *

అమ్మగోరూ! ఓపాలి తలుపు తియ్యండి!" అన్న కేక వినపడింది వీధిలోంచి. శారద మెల్లగా వెళ్ళి తలుపు తెరచింది. తాలూకాఫీసు ముసలిప్యూన్ ఎదురుగా కనబడ్డాడు.

"ఏం వీరన్నా! యిలా వచ్చావు?"

"నిన్న తాసీల్దారుగోరు అర్జెంటుగా పోలారం కాడికి కాంప్ ఎల్లారండి ఆరితో పాటు పంతులుగోరిని కూడా తీసికెల్లారండి. తమతో మనవి సెయ్యమన్నారండి పంతులుగోరు. నిన్న సందకాడే సెప్పవలసిందండి. మరిసిపోయాను ముసలి ముండావోడిని. ఎదీ గాపకం వుంటలేదమ్మా"

"పోనీలే వీరన్నా! బాధపడకు. మళ్ళీ ఎప్పుడొస్తావన్నారు?"

"ఈ మాపిటికి వచ్చేత్తారండి ... సెలవండమ్మా!"

"ఊఁ! మంచిది"

దీర్ఘంగా నిట్టూర్చింది శారద. ముసలి వీరన్న వెళ్ళిపోతున్నాడు. అటుచూసింది శారద "ఇదిగో వీరన్నా!" మళ్ళీ అతన్ని పిలిచింది.

"ఏమండమ్మా?"

"ఆవిడ యింకా వుందా ఆఫీసులో?"

వీరన్న నెరసిపోయిన కోరమీసాల్లోంచి చిన్న నవ్వు తొంగి చూసింది. "రమాదేవి గారేనాండి? అబ్బే...వారంరోజులు నాడే ఎల్లిపోయారండి. ఏలూరు టాన్సరయిందండి!"

"శని విరగడయింది!" అనుకుంది శారద. ఆమె హృదయం తేలిక పడింది.

ప్రాగ్దిశ పురిటినొప్పులు పడుతోంది.

బాలభానుణ్ణి ప్రసవించబోతోంది.

బలిభుక్కులు ప్రభాతగానం పాడుతున్నాయి. ★

రోజంతా శుభ్రముగా నుండుటకు

ఆకర్షణీయమైన సువాసన, బహు మెత్తని పొడి-మరే టాయిలెట్ పౌడరులోనూ లేనట్టి-చెమట దుర్గంధమును, చర్మవ్యాధులను గలిగించు క్రిములను నిర్మూలించే లోకప్రసిద్ధయిన జి.11* వీటిని గలిగియున్నప్పటికి గోద్రెజ్ టాయిలెట్ పౌడరు ఎక్కువ ఖరీదేమీ లేదు.

ఉక్కపోతనుండి వింకదైన శీఘ్ర విముక్తి గలిగించి చెమటవల్ల చర్మము రేగుటను పోగొట్టును... ఇది పసిబిడ్డలకు వరప్రసాదము!

గోద్రెజ్


టాయిలెట్ పౌడరు

దుర్గంధమును పోగొట్టును

సురక్షకమైనది • సువాసనగలది • శమనకరమైనది

సంపూర్ణ రక్షణకు సింథాల్ తో స్నానముచేసిన పిదప వాడండి.

(* పేటెంట్ హెగ్జాక్లోరోఫిన యు. ఎస్. పి.)



గోద్రెజ్ శ్రేష్ఠమైన సబ్బులను ఇతర టాయిలెట్రిలను తయారుచేయును.